సాక్షి
రంగారెడ్డి

గురువారం । 20 । జూలై । 2023



అక్రమ నిర్మాణాలు

ఆదిబట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది.

8లో▸



బీజేపీదే అధికారం

వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీసీ కమిషన్ జాతీయ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు.

8లో▸



రైతుల కష్టాలు తెలుసు

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతుల కష్టాలు తెలుసని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు.

8లో▸

న్యూస్‌రీల్

నేడు బాటసింగారానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న అశోక్‌గౌడ్ తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం బాటసింగారం గ్రామానికి రానున్నారని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొత్త అశోక్‌గౌడ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న ప్రజాసమస్యలను గుర్తించడంలో భాగంగా బాటసింగారంలో ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాలను పరిశీలిస్తారని స్పష్టంచేశారు. రాష్ట్రంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేసేవరకు బీజేపీ పోరాడుతుందని వెల్లడించారు. ఇప్పటికే ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరూ కార్యక్రమానికి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండిగారి విష్ణుగౌడ్, నాయకులు యాదగిరిరెడ్డి, అర్జున్‌రెడ్డి, జంగమయ్యగౌడ్, పాపయ్య, వేణుప్రకాశ్, ఎంపీటీసీ యాదగిరి పాల్గొన్నారు.

నేడు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

తుర్కయంజాల్: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అల్బెండజోల్ మాత్రలు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా 8,66,000 మందిని గుర్తించామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఒకటి నుంచి 19 ఏళ్ల వయసున్న వారందరికీ డీవార్మింగ్ మాత్రలు వేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని 42 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా 406 మంది ఏఎన్‌ఎంలు, 1,368 ఆశ కార్యకర్తలు, సూపర్ వైజర్లకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. ఏడాది నుంచి రెండేళ్ల వయసున్న చిన్నారులకు మధ్యాహ్న భోజనం తర్వాత సగం మాత్ర వేయాలని సూచించారు. రెండు నుంచి మూడేళ్ల వారికి ఒక టాబ్లెట్‌ను పొడిగా చేసి నీటిలో కలిపి తాగించాలని, మూడు నుంచి 19 ఏళ్ల వారు చప్పరించి లేదా నమిలి మింగేలా చూడాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్బెండజోల్ మాత్రల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. జిల్లా టీకాల అధికారి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి

జిల్లా అడిషనల్ ఆర్డీవో నీరజారెడ్డి



కడ్తాల్‌లో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న నీరజారెడ్డి తదితరులు

కడ్తాల్: ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని జిల్లా అడిషనల్ ఆర్డీవో నీరజారెడ్డి అన్నారు. కడ్తాల్‌లో ఇంకుడు గుంతల నిర్మాణ పనులను ఇబ్రహీంపట్నం క్లస్టర్ ఏపీడీ సక్రియానాయక్, ఎంపీడీవో రామకృష్ణ, స్థానిక సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నీరజారెడ్డి మాట్లాడుతూ.. వర్షపు నీరు వృథా కాకుండా ఎక్కడికక్కడ ఇంకుడు గుంతల్లోకి చేరేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను పెంచేందుకు ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ –2023లో భాగంగా గ్రామ పంచాయతీల పరిధిలో అనుకూలమైన స్థలాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ అధికారులు అంజయ్య, సద్గుణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా రెవెన్యూ అధికారిగా సంగీత

సాక్షి, రంగారెడ్డిజిల్లా: జిల్లా రెవెన్యూ అధికారిగా సంగీత నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఈమె హైదరాబాద్ జిల్లా న్యాయాధికారిగా పని చేశారు. అదే విధంగా ఇప్పటి వరకు ఇక్కడ డీఆర్‌ఓగా పని చేసిన జేఎల్‌బీ హరిప్రియ మేడ్చల్ డీఆర్‌ఓగా బదిలీపై వెళ్లారు. హైదరాబాద్ జిల్లా యూఎల్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేసిన కేఎస్‌బీ కుమారిని రంగారెడ్డి జిల్లా లాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌గా నియమించారు. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

‘గృహలక్ష్మి’కి రాజకీయ రంగు

నోటిఫికేషన్ రాకముందే జాబితా సిద్ధం చేసిన ఎమ్మెల్యేలు

- జీఆర్‌ఎస్ కార్యకర్తలు, మద్దతుదారులకే పెద్దపీట
- పలుచోట్ల ఇళ్ల పేరుతో అక్రమ వసూళ్లు

అలు లేదు.. చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అనేలా మారింది జిల్లాలో గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక. ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన వెలువడకముందే పైరవీలు షురువయ్యాయి. పలుచోట్ల అధికార పార్టీ నేతలు మరో అడుగు ముందుకేసి లబ్ధిదారులను సైతం ఎంపిక చేస్తున్నారు.



సాక్షి, రంగారెడ్డి జిల్లా: కలెక్టర్ పర్యవేక్షణలో పూర్తి పారదర్శకంగా జరగాల్సిన ఇళ్ల మంజూరు.. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతల కనుసన్నల్లో కొనసాగుతోందనే విమర్శలు ఊపందుకున్నాయి. దీంతో ఏ పార్టీ అండదండలు లేని సామాన్యులకు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు కట్టుకునే భాగ్యం దక్కే పరిస్థితులు కనిపించడం లేదు. జిల్లాలో మొత్తం ఎనిమిది నియోజకవర్గాలు ఉండగా, ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల చొప్పున మొత్తం 24 వేల మందికి ఈ పథకం కింద లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే నోటిఫికేషన్ ఇంకా వెలువడక ముందే కొంతమంది ఎమ్మెల్యేలు లబ్ధిదారుల తుది జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం.

గుట్టుగా జాబితా

సొంత స్థలం ఉండి, ఇంటి నిర్మాణానికి ఆర్థిక స్తోమత లేని పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో గృహలక్ష్మి పథకాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఇటీవల మార్గదర్శకాలు కూడా జారీ చేసింది. ఒక్కో లబ్ధిదారునికి రూ.3 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొంది. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో చెల్లించనున్నారు. అయితే ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ జారీ కాలేదు. కానీ క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మాత్రం అప్పుడే పూర్తయ్యింది. రూరల్ ఏరియాల్లో కలెక్టర్, జీహెచ్‌ఎంసీ పరిధిలో కమిషనర్ పర్యవేక్షణలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాల్సి ఉంది. కానీ పూర్తిగా ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ముఖ్యనేతల సమక్షంలో జాబితా సిద్ధమవుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది. నోటిఫికేషన్ రావడమే ఆలస్యం.. ముందస్తుగా ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లను స్వయంగా ప్రజాప్రతినిధులే సంబంధిత అధికారులకు సిఫారసు చేసి ఆమోదింపజేయనున్నారు.

నేతల చేతివాటం

కొంత మంది నేతలు గృహలక్ష్మి పథకాన్ని క్యాష్ చేసుకునేందుకు యత్నిస్తున్నారు. ఇళ్లు ఇప్పిస్తామని నమ్మబలికి పేదల నుంచి ఆధార్, రేషన్, ఓటరు కార్డులు, ఖాళీ స్థలానికి సంబంధించిన పత్రాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని అమాయకుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఒక్కో వ్యక్తి నుంచి రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు కమిషన్ రూపంలో ముందే వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఏ విధంగా చూసినా అధికార పార్టీ కార్యకర్తలకే ఈ పథకం ద్వారా ఎక్కువ ప్రయోజనం చేకూరే అవకాశం ఉండడంతో ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

మార్గదర్శకాలివే..

- సొంత స్థలం ఉండాలి
- మహిళ, వితంతువు పేరున కేటాయింపు
- లబ్ధిదారులకు నచ్చినట్లుగా ఇల్లు కట్టుకునే వెసులుబాటు
- రెండు గదులతో స్లాబ్ వేసుకోవాలి. టాయ్‌లెట్ తప్పని సరి
- ప్రభుత్వం ఆమోదించిన గృహలక్ష్మి పథకం లోగోను ఇంటిపై వేస్తారు.

బిల్లుల చెల్లింపులు ఇలా..

బేస్‌మెంట్ స్థాయిలో	రూ. లక్ష
రూఫ్ లెవల్ పూర్తయ్యాక	రూ.లక్ష
నిర్మాణం పూర్తయ్యాక	రూ.లక్ష

నోటిఫికేషన్ వచ్చిన తర్వాతే..

గృహలక్ష్మి పథకానికి సంబంధించి వారం రోజుల్లో నోటిఫికేషన్ వస్తుంది. ఆ తర్వాతే దరఖాస్తులు స్వీకరిస్తాం. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఇప్పటికీ మొదలు కాలేదు. రాజకీయ పార్టీల నేతలు ప్రజల నుంచి ఆధార్, రేషన్, ఓటర్ ఐడీ కార్డులు, ఖాళీ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకుంటున్న విషయం మా దృష్టికి రాలేదు. లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటి వరకు ఎలాంటి మార్గదర్శకాలు రూపొందించలేదు. అర్హుల ఎంపికలో పారదర్శకత పాటిస్తాం.

– రాజేశ్వర్‌రెడ్డి,
జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి



ఆనంద్ మృతదేహానికి ఆస్పత్రి నుంచి అంతిమ వీడ్కోలు పలుకుతున్న వైద్యులు

ఆనంద మృతజీవనుడు

- జీవన్మృతుడి అవయవ దానం
- గుండె, లివర్, ఇతర భాగాలు సేకరించిన వైద్యులు
- పుట్టెడు దుఃఖంలోనూ ఆదర్శంగా నిలిచిన ఆనంద్ తల్లిదండ్రులు



ఆనంద్(ఫైల్)

షాద్‌నగర్: అర్ధంతరంగా ముగిసిన ఓ యువకుడి జీవనం.. ఆరిపోతున్న పలువురి బతుకులకు ప్రాణం పోసింది. దీంతో భౌతికంగా అతను లేకపోయినా.. మరికొందరికి ప్రాణదాతగా నిలిచాడు. గుండెల్లో నుంచి ఉబికి వస్తున్న దుఃఖాన్ని కళ్లల్లోనే ఆపుకొంటూ కుమారుడి అవయవాలు దానం చేసిన ఆ తల్లిదండ్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారు.

ఏం జరిగిందంటే..

కేశంపేట మండలం పాపిరెడ్డిగూడకు చెందిన రాధాబాయి, పెంటోజీ దంపతులకు ముగ్గురు సంతానం. చిన్న కుమారుడు ఆనంద్(28) షాద్‌నగర్‌లోని తన సోదరి వద్ద ఉంటూ ప్రైవేటు పరిశ్రమలో పని చేస్తున్నాడు. గత ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనంపై షాద్‌నగర్ నుంచి పాపిరెడ్డిగూడకు వెళ్తుండగా కమ్మదనం శివారులోని మలుపు వద్ద అదుపు తప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమై రోడ్డుపై పడిపోయిన అతన్ని గమనించిన ప్రయాణికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు.

మృత్యువుతో పోరాడి..

ఆనంద్ తలకు బలమైన గాయాలు కావడంతో బ్రెయిన్ డెడ్ అయింది. కొడుకును బతికించుకునేందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేసిన ప్రయత్నాలు ఫలించ లేదు. చికిత్స అందిస్తున్న వైద్యులు సోమవారం ఆనంద్‌ను జీవన్మృతుడిగా ధ్రువీకరించారు. ఆస్పత్రి వర్గాల ద్వారా ఈ విషయం తెలుసుకున్న జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానంపై బాధిత కుటుంబ సభ్యులతో చర్చించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ తిరిగిరాని తమ బిడ్డ అవయవాలను మరొకరికి దానం చేసేందుకు అంగీకరించారు. దీంతో వైద్యులు ఆనంద్ శరీరంలో నుంచి గుండె, లివర్, ఇతర భాగాలను సేకరించారు. అవయవదానం చేసిన ఆనంద్‌కు ఆస్పత్రిలో అంతిమ వీడ్కోలు నిర్వహించారు. బుధవారం స్వగ్రామంలో అంత్యక్రియలు పూర్తిచేశారు.

వచ్చే నెలలో ‘డబుల్’ ఇళ్లు


నగరంలో అక్టోబర్ వరకు 70 వేల గృహాల పంపిణీ

- లబ్ధిదారుల ఎంపికలో అత్యంత పారదర్శకత
- ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్



సాక్షి, సిటీబ్యూరో: నగర పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు త్వరలో అందజేయనున్నట్లు ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకొని వాటిని వేగంగా పూర్తి చేస్తోందని, ఇప్పటికే ఇందులో అత్యధిక భాగం ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. మిగిలిన చోట్ల పనులు తుది దశలో ఉన్నాయన్నారు. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకొని పంపిణీకి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు అందించే కార్యక్రమానికి సంబంధించి జీహెచ్‌ఎంసీ షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి సంబంధించిన అంశంలో రెవెన్యూ యంత్రాంగం నుంచి మద్దతు తీసుకొని ముందుకు కదలనుంది. డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎంపికను అత్యంత పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే డబుల్ బెడ్రూం ఇళ్లు అందేలా చూడాలని మంత్రి కేటీఆర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్ల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. ఇళ్ల పంపిణీ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు మొదటి వారంలో ప్రారంభమవుతుంది. ఇది అక్టోబర్ మూడో వారం వరకు కొనసాగుతుంది. దాదాపు 6 దశల్లో ఇప్పటికే పూర్తయిన సుమారు 65 వేలకుపైగా పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లను పేదలకు అందిస్తారు. వీటికి అదనంగా తుది దశలో ఉన్న ఇళ్లను కూడా ఎప్పటికప్పుడు ఈ పంపిణీ కార్యక్రమానికి అదనంగా జత చేసే అవకాశం ఉంది.

రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగే చైన్‌స్నాచర్



సీసీ ఫుటేజీలో నిందితుడి చోరీ దృశ్యాలు

చిలకలగూడ: చిలకలగూడ ఠాణా పరిధిలోని పద్మారావునగర్‌లో వృద్ధురాలి మెడలోంచి బంగారు గొలుసును లాక్కెళ్లిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగి. పోలీసులు ఈ ఘటనను గోప్యంగా ఉంచడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితున్ని గుర్తించి నాలుగు తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకుని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పద్మారావునగర్ వెంకటాపురం కాలనీకి చెందిన 73 ఏళ్ల లోకేశ్వరి ఈ నెల 16న ఉదయం ఇంటిబయట వాకిలి ఊడుస్తుండగా ఓ ఆగంతుకుడు వచ్చి అద్దె ఇంటి కోసం ఆరా తీశాడు. తనకు తెలియదని చెప్పి ఇంట్లోకి వెళ్లేందుకు వెనక్కి తిరిగేలోగా ఆమె మెడలోని బంగారు గొలుసు తెంపుకొని పర్యారయ్యాడు. గొలుసు తెంపే క్రమంలో వృద్ధురాలు కిందపడటంతో గాయపడింది. చైన్‌స్నాచింగ్‌పై పోలీసులకు బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. స్నాచింగ్‌కు పాల్పడిన నిందితుడు కడప జిల్లా పులివెందుల బ్రాహ్మణపల్లికి చెందిన హర్షవర్ధన్‌రెడ్డిగా పోలీసులు గుర్తించారు. నగరంలోని మియాపూర్ స్వర్ణపురి కాలనీలో నివస్తున్న అతడు సికింద్రాబాద్‌లో రైల్వే కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నట్లు తేలింది. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనపై చిలకలగూడ పోలీసులు పెదవి విప్పకపోవడం గమనార్హం.

జీపీఎస్‌లకు కొత్త పరీక్ష!

- క్రమబద్ధీకరణకు ఎనిమిది నిబంధనలు
- అభివృద్ధి పనుల ఆధారంగా మార్కుల కేటాయింపు
- పనితీరును లెక్కగట్టేందుకు ప్రత్యేక కమిటీ
- ఆందోళనలో జూనియర్ పంచాయతీ సెక్రటరీలు



క్రమబద్ధీకరణ చేయాలని ధర్నా చేస్తున్న జీపీఎస్‌లు (ఫైల్)

షాబాద్: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు పోరాటం తప్పడం లేదు. మూడేళ్ల సర్వీస్ పూర్తయిన తర్వాత రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. మరో ఏడాది పొడిగించింది. నాలుగేళ్ల తర్వాత కూడా హామీ నెరవేరకపోవడంతో గతేడాది 16 రోజుల పాటు సమ్మె చేపట్టారు. సంబంధిత శాఖ మంత్రి హామీతో తిరిగి విధుల్లో చేరారు. తాజాగా ఎనిమిది రకాల మార్గదర్శకాలను విడుదల చేసి, ఇందులో వారి పనితీరు ఆధారంగా మార్కులు ఇచ్చి, పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

- జిల్లాలో 585 గ్రామ పంచాయతీలు ఉండగా ఇందులో 35 మంది రెగ్యులర్, 152 ఔట్ సోర్సింగ్ కార్యదర్శులు, 353 మంది జేపీఎస్‌లు విధులు నిర్వర్తిస్తున్నారు.
- 2019లో ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా పరీక్ష రాసి ఎంపికైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారు.
- వీరిలో కొందరికి ఇతర ఉద్యోగాలు రావటంతో ఖాళీలు ఏర్పడ్డాయి. వాటిని ఔట్ సోర్సింగ్ ద్వారా భర్తీ చేశారు.
- మొదట జేపీఎస్‌లకు మూడేళ్ల ఏళ్ల సర్వీస్ పూర్తయ్యాక రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది.
- మూడేళ్ల తర్వాత నిబంధనల పేరిట మరో ఏడాది పొడిగించారు. గతేడాది ఏప్రిల్‌కు నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నారు.

నిబంధనలతో కొర్రీ

- నాలుగేళ్ల సర్వీసు దాటిన జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేసేందుకు ప్రభుత్వం 8 రకాల మార్గదర్శకాలను విడుదల చేసింది.
- వీటికి అనుగుణంగా పనులు చేస్తేనే మార్కుల ఆధారంగా క్రమబద్ధీకరణ చేపడుతామని తెలిపింది.
- నాలుగేళ్లు పూర్తిచేసుకున్న జేపీఎస్‌ల పనితీరును కొలిచేందుకు ముగ్గురితో ఓ కమిటీని వేయనున్నట్లు పేర్కొంది.
- అదనపు కలెక్టర్, ఎస్పీ, లేదా డీఎస్పీ, డీఎఫ్‌ఓలతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో జేపీఎస్‌ల పనితీరును గుర్తిస్తామని పేర్కొంది.
- సర్కారు నిబంధనలపై జేపీఎస్‌లు పెదవి విరుస్తున్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు, ట్రాక్టర్ కిస్తులు సర్పంచ్ పరిధిలో ఉంటుందని, గ్రీన్ బడ్జెట్ నిధులు విడుదల కాకపోతే తాము నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీలకు అందించే ఆర్థిక సంఘం నిధులను కొద్ది నెలలుగా నిలిపివేయడంతో జీపీల నిర్వహణ కష్టంగా మారింది.
- ఇలాంటి సమయంలో ప్రభుత్వం మార్కుల పేరిట నిబంధనలు విధించి తమను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని జేపీఎస్‌లు ఆవేదన చెందుతున్నారు.

మార్కులు ఇలా...

రోడ్లు, డ్రైనేజీలు శుభ్రం, దోమల నివారణ చర్యలు, పంచాయతీ రికార్డులు, డంపింగ్ యార్డు, వర్మి కంపోస్టు తయారీ, వైకుంఠ ధామాల నిర్వహణ, పన్ను వసూలు, మొక్కల పెంపకం, క్రీడా ప్రాంగణ నిర్వహణ పక్కాగా చేపడితే 35 మార్కులు కేటాయిస్తుంది. ఇందులో వందశాతం ఇంటి పన్ను వసూళ్లకు 10 మార్కులు, నర్సరీ, మొక్కల పెంపకం, పంపిణీకి 10 మార్కులు, రోడ్ల పక్కన, ఇళ్లలో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం, తోటల పెంపకానికి 10 మార్కులు, విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐల చెల్లింపునకు 10, గ్రీన్ బడ్జెట్‌కు 5 మార్కులు, తడి, పొడి చెత్త సేకరణకు 15, జనన, మరణాల రికార్డుల నిర్వహణకు 5 కలిపి మొత్తం 100 మార్కులను కేటాయించారు.

షరతులు తొలగించాలి



నాలుగేళ్ల సర్వీస్ పూర్తయిన తమను ఎలాంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పనులు చేయాలంటే మాకు నష్టం తప్పదు. సర్పంచుల బాధ్యతలను మాకు ముడిపెట్టడం సరైంది కాదు. నిబంధనలపై ప్రభుత్వం పునరాలోచించాలి.

– ఆశ్రిత, జీపీఎస్, నరెడ్లగూడ, షాబాద్

జూనియర్ కాలేజీల్లో 73 పోస్టులు

- గెస్ట్ లెక్చరర్లకు దరఖాస్తుల ఆహ్వానం
- 24 చివరి తేదీ..
- 28న సర్టిఫికెట్ల వెరిఫికేషన్



సాక్షి, రంగారెడ్డి జిల్లా: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్ పోస్టుల(51 జనరల్, 12 ఒకేషనల్) భర్తీకి ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి వెంక్యానాయక్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంబంధిత సబ్జెక్టు పీజీ కోర్సులో 50 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 24వ తేదీలోపు మహబూబియా బాలికల జూనియర్ కాలేజీలో అందజేయాలని సూచించారు. 28న ఉదయం 10 గంటలకు నిర్వహించే వెరిఫికేషన్‌కు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని పేర్కొన్నారు.

ఖాళీలు ఇక్కడే..

బీహెచ్ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంగ్లిష్, మ్యాథ్స్, ఫిజిక్స్(2 పోస్టుల చొప్పున), సంస్కృతం, జువాలజీ పోస్టులు, చేవెళ్ల కాలేజీలో బోటనీ, కామర్స్, హిందీ, పొలిటికల్ సైన్స్, ఇబ్రహీంపట్నంలో హిస్టరీ, కందుకూరులో జువాలజీ, కొత్తపేట కాలేజీలో ఇంగ్లిష్, ఫిజిక్స్, జువాలజీ, మాడ్గులలో బోటనీ, కెమిస్ట్రీ, ఎకానమిక్స్, మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్, పొలిటికల్ సైన్స్, కామర్స్, మహేశ్వరం జూనియర్ కాలేజీల్లో బోటనీ, కామర్స్, హిందీ, మంచాల జూనియర్ కాలేజీలో ఎకానమిక్స్, హిందీ, జువాలజీ, మెగిలిగిద్దలో బోటనీ, ఎకానమిక్స్, మ్యాథ్స్, పొలిటికల్ సైన్స్, రాయదుర్గంలో ఎకానమిక్స్, మ్యాథ్స్, జువాలజీ, తెలుగు, రాజేంద్రనగర్‌లో బోటనీ, హిందీ, మ్యాథ్స్, జువాలజీ, సరూర్‌నగర్‌లో ఎకానమిక్స్, బోటనీ, షాద్‌నగర్‌లో మ్యాథ్స్, హిందీ, ఎకానమిక్స్, శంషాబాద్‌లో ఫిజిక్స్, యాచారం జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్, ఎకానమిక్స్, మ్యాథ్స్, జువాలజీ సబ్జెక్టుల బోధనకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఒకేషనల్ కోర్సుల్లోను 12 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో ప్రచారం నిర్వహిస్తున్న ఆచారి

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి

కడ్తాల్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి. ఆచారి ధీమా వ్యక్తం చేశారు. స్వశక్తి కరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వెలుగురాళ్ల తండా, మైసిగండి, చిన్నవేముబావితండా, గడ్డమీది తండాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రప్రభుత్వం 9ఏళ్లుగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించిందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మోహన్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు మాన్య, నాయకులు రవీందర్‌రెడ్డి, మహేశ్, అశోక్‌రెడ్డి, సాయిలాల్, రెడ్యా, లక్ష్మన్, చందన్, రాందాస్, శ్రీశైలం గౌడ్,వెంకటేశ్, దశరథ్, ప్రేమ్‌కుమార్,సాయిప్రభు ఉన్నారు.

డాక్యుమెంట్ పోయినది

శ్రీమతి జ్యోతి ప్రజ్ఞా, మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొంగరకలాన్ బ్రాంచ్, ఇబ్రహీంపట్నంకు చెందిన నేను తెలియచేయునదేమనగా, మా బ్యాంకు వినియోగదారు శ్రీ కాకి కరుణాకర్ తండ్రి రాములు అనే అతను తన టైటిల్ డీడ్ ఒరిజినల్ అంటే రిజిస్టర్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 5545/2005 మా బ్యాంకు వద్ద డిపాజిట్ చేసి 25-05-2005న మా బ్యాంకు నుండి గృహరుణం పొంది ఉన్నారు. SBI బ్రాంచ్, ఇబ్రహీంపట్నం, MRO బ్రాంచ్ నుండి కొంగరకలాన్‌లోని మా బ్రాంచ్‌కు మా లోన్ రికార్డ్స్ తరలించడం జరిగింది. ఆ ప్రక్రియలో, SRO చంపాపేట్ వద్ద నమోదు కాబడిన డాక్యుమెంట్ నం. 5545/2005 తేది: 30 మే, 2005 కలిగిన ఒరిజినల్ రిజిస్టర్ సేల్‌డీడ్ పోయినది. SBI కొంగరకలాన్ బ్రాంచ్ సిబ్బంది సదరు లోన్ ఫైల్ తెరిచినప్పుడు 18 అక్టోబర్, 2018న సదరు ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ పోయినట్లు మేము గుర్తించాము. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినట్లు గుర్తించిన తేది నుండి మా లోన్‌ఫైల్స్ మరియు రికార్డ్స్‌లో దాని గురించి మేము వెతుకుతూనే ఉన్నాము. మేము అన్నివిధిలా ప్రయత్నించినా Doc No. 5545/2005 కలిగిన ఒరిజినల్ రిజిస్టర్ సేల్‌డీడ్ దొరకలేదు. సదరు రిజిస్టర్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం. 5545/2005 పోయిన మాట వాస్తవము మరియు సరైనదని నేను ప్రకటిస్తూ, భవిష్యత్‌లో ఎప్పుడైనా అది దొరికితే తక్షణమే పోలీసులకు తెలియచేయగలమని నేను తెలియచేస్తున్నాను. సెల్ నం.: 9676304162

బ్రాంచ్ మేనేజర్, SBI-కొంగరకలాన్ బ్రాంచ్

ఆరుగురికి రిమాండ్

మీర్‌పేట: ఓ యువకుడి హత్య కేసులో మీర్‌పేట పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేసి బుధవారం రిమాండ్‌కు తరలించారు. సీఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మీర్‌పేట సర్వోదయనగర్ కాలనీకి చెందిన మానుపాటి సాయి వరప్రసాద్ (22) ఈ నెల 16వ తేదీ ఆదివారం రాత్రి 12.30 గంటలకు స్నేహితులు భార్గవ్, ధనుష్‌తో కలిసి బీర్ బాటిళ్లు తీసుకుని వెళ్తున్నాడు. అక్కడే ఉన్న మీర్‌పేటకు చెందిన ఎరుకల నితీష్‌గౌడ్ అతని స్నేహితులు బీర్ బాటిళ్లు ఇవ్వాలని బెదిరించారు. దీంతో నితీష్‌గౌడ్ కత్తితో వరప్రసాద్‌పై దాడి చేయగా తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ కేసులో ప్రధాన నిందితుడు నితీష్‌గౌడ్‌తో పాటు ఆర్ఎన్‌రెడ్డి నగర్‌కు చెందిన ఇందుర్తి మహేందర్‌రెడ్డి (20), జిల్లెలగూడకు చెందిన కుంటాల సాయికిరణ్‌గౌడ్ (31), నిమ్మగుడుపు మనోహర్‌గౌడ్ (34), శంషాబాద్ పెద్దతుప్పర గ్రామానికి చెందిన కాటుకూరి సురేష్‌గౌడ్ (36), కాటుకూరి వెంకటేష్‌గౌడ్ (39)పై హత్యానేరం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఆయుధచట్టం కింద కేసులు నమోదు చేశారు.

కాంట్రాక్ట్ కార్మికుడి అదృశ్యం



రాజ్‌కపీల్(ఫైల్)

కొత్తూరు: కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న హెచ్ఐఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న ఓ కార్మికుడు అదృశ్యమయ్యాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన రాజ్‌కపీల్ (20) కొన్ని నెలలగా హెచ్ఐఎల్ పరిశ్రమలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అయితే ఈ నెల 18వ తేదీ నుంచి కనిపించడం లేదు. దీంతో తోటి కార్మికులు బుధవారం కంట్రాక్టర్ సోనుకుమార్‌కు సమాచామిచ్చారు. అతడి కోసం పలు ప్రాంతాల్లో వెతికారు. అయినా ఆచూకీ తెలియకపోవడంతో కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి



మృతిచెందిన ఆవు, బాధితుడు, తదితరులు

తలకొండపల్లి: మండల పరిధిలోని ఖానాపూర్‌లో విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందింది. ఖానాపూర్‌కు చెందిన కొప్పు మహేశ్ పాడి ఆవులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. తన వ్యవసాయం పొలంలోకి ఆవును మేపేందుకు తీసుకెళ్లాడు. మేత మేస్తూ విద్యుదాఘాతానికి గురై ఆవు మృతి చెందింది. ఆవు విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు మహేశ్ ఆవేదన వ్యక్తం చేశాడు. సర్పంచ్ వెంకట్రామిరెడ్డి వ్యక్తిగతంగా బాధితుడికి రూ. 5000 ఆర్థికసాయం అందించారు. ప్రభుత్వం పరంగా సాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చాడు.

అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

- అనుమతులు లేకున్నా వెలుస్తున్న బహుళ అంతస్తులు
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు
- రెచ్చిపోతున్న అక్రమార్కులు



ఆదిబట్లలో అక్రమ నిర్మాణాలు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. అనుమతులు గోరంతా నిర్మాణాలు కొండంతా అన్న చందంలా వ్యవహరిస్తున్నారు అక్రమార్కులు. నిర్మాణాలను అడ్డుకోవాల్సిన మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదే అదనుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. అక్రమ నిర్మాణాలకు షాడో ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

అక్రమ నిర్మాణాలు

మున్సిపాలిటీలోని 15 వార్డుల్లో అత్యధికంగా టీసీఎస్, ఆదిబట్ల, కొంగరకలాన్, మంగళ్‌పల్లి ప్రాంతాల్లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. టీసీఎస్ పోలీస్‌స్టేషన్ ముందు చేపట్టే నిర్మాణాలకు స్టిల్ ప్లస్ టూ మాత్రమే అనుమతులు పొందారు. కానీ ఇక్కడ ఒకేసారి పదుల సంఖ్యలో నిర్మాణాలు చేపడుతున్నారు. మంగళ్‌పల్లి గేటు వద్ద కూడా ఇదే దుస్థితి నెలకొంది. నిర్మాణాలకు ఒక పక్క ప్లాస్టింగ్ చేయడం, మరో పక్క సున్నం వేయడం చేస్తున్నారు. అంతా చకచకా ముగిస్తున్నారు.

అక్రమాలకు అండదండలు

ఆదిబట్లలో జరిగే అక్రమ నిర్మాణాలకు ఓ షాడో ప్రజాప్రతినిధి అండదండలు పుష్కలంగా ఉన్నట్లు సమాచారం. రియల్టర్లు, బిల్డర్లను ముడుపులు ఇవ్వాలని బెదిరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. అడిగినంత ఇవ్వకుంటే అధికారులకు సమాచారమిచ్చి నిర్మాణాలను నిలిపివేస్తున్నారని చెబుతున్నారు. ఇప్పటికే అనేకసార్లు ఇలాంటి ఘటనలు జరిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలసెంట్రింగ్ సామగ్రి, పారలు, గంపలు, కటింగ్ మిషన్లు ఎత్తుకెళ్లారని నిర్మాణదారులు చెబుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం

పట్టణంలో జరిగే నిర్మాణలపై మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. కానీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. భవనాలు పూర్తైనా అక్రమార్కుల ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు.

అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి



అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచే ప్రసక్తే లేదు. అధికారులు వెంటనే కూల్చివేయాలి. లేదంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం. టౌన్ ప్లానింగ్ అధికారుల, మున్సిపల్ కమిషనర్ స్పందించాలి. ఎక్కడ అక్రమాలు జరిగినా చర్యలు తీసుకోవాలి. బహుళ అంతస్తుల నిర్మించుకునేవారు అనుమతులు పొందాలి.

– కళమ్మ, వైస్ చైర్‌పర్సన్, ఆదిబట్ల మున్సిపాలిటీ

చర్యలు తీసుకుంటాం



ఆదిబట్లలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న మాట వాస్తవమే. అనేక మార్లు హెచ్చరికలు జారీ చేశాం. అయినా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికే నోటీసులిచ్చాం. ఎలాంటి అక్రమాలు, అవినీతి జరగడం లేదు. విజిలెన్స్ అధికారులు చర్యలు తీసుకునేలా చేస్తాం.

– అమరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆదిబట్ల

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ RR Legal & Real Estate Consultancy: Hyd & చుట్టు ప్రక్కల ప్రాంతాల యందలి మీ స్థలాల సమస్యలు (బ్యాంక్‌లోన్లు, ఇతర న్యాయపరమైన చిక్కులు) పరిష్కరించ బడును/ అమ్మించబడును. Ph: 9949869999 [HA-13638]

FLAT FOR SALE

■ Mehdipatnam 1104 Sft 2BHK, 3rd Flr. with Two Balconies, N/F, Car Parking, Lift, All Facilitis at Navodaya Colony, St. Ann's College. Rs. 43 Lakhs, Negotiable. Ph: 9396484990 [HA-13944]

PLOT FOR SALE

■ VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 96031 45395 [B-92]

VILLAS FOR SALE

■ New-age Design Premium Villas for sale in Raviryala for just Rs.1.80 Crores. Contact : +91 7353585358. Sark Projects [HA-94265]

Services

■ మీ బంగారం తాకట్టులో ఉందా వడ్డీ చెల్లించ లేకపోతున్నారా తాకట్టులో ఉన్న బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్ : 7013501541 [H-788602]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788716]

■ మీ బంగారం మణప్పురం, ముత్తుట్ మరియు ఏ ఇతర ఫైనాన్స్ లో ఉన్నా మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. ఫోన్ : 8886456484. [H-189261]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 9390 222 788 [B-116695]

CHITS & DEPOSITS

■ కపిల్ చిట్‌ఫండ్స్‌లో 5లక్షలు, 10, 15, 25, 50 లక్షలు మరియు 1Cr చిట్స్ కలవు Deposits కూడా కలవు కా॥వారు T.S.Rao ను సం॥గలరు. Ph: 7013808479, 8179948281 [HA-1337]

■ కపిల్ చిట్స్‌లో 1 లక్ష నుండి 1Cr వరకు, చిట్స్ కలవు వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. సంప్ర॥ మల్లికార్జున గుప్తా. Ph: 8639618422/ 9848050445 [H-189359]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Satish Kumar Alluri R/o 3-5-246/3a, Krishna Nagar, HB Colony, Moulaali, Hyderabad - 500040 have changed my minor son's name from Mahesh Viswanad Raju to Ahiyb Joel Alluri for all purposes. [DA-27358]

■ I, Aparna, spouse of S Anoop Kumar resident of B-1426 NGO's Colony Vanasthalipuram Hyderabad-500070 have changed my Name from Aparna to A Raga Sudha vide Affidavit at 216993 dated 07.06.2023 at Hyderabad [HA-3811]

■ I, M Venkateswar Reddy (Old Name) R/o:2-72Udandapur(V), Itikyala(M), Jogulamba Gadwal(D) Has Changed My Name As Molkaseema Venkateshwar Reddy (New Name),As per Adhar card no 218832767791 For All Purposes. [HA-3308]

■ I, K Kasturi Rangaiah S/o: Krishnappa Chikkarangappa R/o. H.No. 1-2-365/36, Lower Tank Bund Road, Ramakrishna Math Marg, Domalguda Hyderabad. 500029 Changed My Name to SWAMI DIVYABODHANANDA. [H-780846]

LOST

■ I,THUMMA VIJAY REDDY, S/oT.Marreddy. H.no 3-76/1/P.No.13,Nadergul,TS,I lost my original Indian Passport no.E3447074 while traveling on bike if any body found ph: 9951418447 [H-189365]

OLD AGE HOME

■ త్రివేణి హోంకేర్ వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకోవడానికి వంట, ఇంటి పనికి వర్కర్స్‌ను మీ ఇంటికే పంపబడును. ఫోన్ : 9160900023, 9160900024 [HA-189309]

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036. [H-781644]

■ ఆదరణ ఓల్డేజ్ హోమ్ వృద్ధులకు బెడ్ పేషెంట్స్‌కు ఆయాలు నర్సులతో 24 గం॥లు సర్వీస్ చేయబడును సింగిల్ రూమ్స్ సదుపాయం కలదు. దయానందనగర్ మల్కాజ్‌గిరి. Ph: 9347210490 [H-189502]

Wanted

■ శ్రీ సాయి హోం కేర్ 24/7 మా వద్ద వుండి మంచంమీద ఉన్న వృద్ధులకు సేవ చేయటానికి, పిల్లలను చూడటానికి పని వారు కావలెను. ఫోన్ : 9533909627, 9494071023 [H-780941]

■ లాలాగూడ-సికింద్రాబాద్ ఇంట్లోనే ఉంటూ పనిచేయడానికి ఏ బాదరాబందీ లేని 25 నుండి 40 సం॥లోపు వయసు ఉన్న వారు ఇంటి పనికి ఒకరు మరియు వంట పనికి ఒకరు విడివిడిగా కావలెను. వసతి+భోజనం కలదు. (2) మరియు భార్య భర్తలు కూడా కావలెను. జీతం+వసతి మాత్రమే కలదు. Ph: 9701946871 [HA-189556]

■ BiPC ఇంటర్-ట్యూషన్‌టీచర్స్,టెలికాలర్స్,యాంకర్స్ వీడియో ఎడిటింగ్, చర్చి పాస్టర్స్, క్రిస్టియన్లు, సూపైజర్స్, డ్రైవర్లు, వంట మనిషి, హెల్పర్లు. Q: 10-డిగ్రీ. పి.జి., జీ: 10-20K. ఫోన్: 9505261777 [H-189229]

■ ప్రముఖ సంస్థకు మాయిఖ్య మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 88654 86421. [M-1221457]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788820]

■ లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K, Ph: 9640400073 [H-189310]

■ Work from Home in Corporate Company. Free Training and support. Any background people can work with us. M/F. Age 40yrs. & Above only. Ph: 7013794440 [HA-94252]

■ Wanted Marketing Executives for all Loans Freshers / Exp. Sal: 10K to 12K + T.A. Qualification: 10th/Inter, Kukatpally. Cell: 8184801789. [HA-29880]

FACULTY TEACHERS

■ Wanted Teachers to Teach Social, Hindi, Physics for VI to X & English, Social I to V, PET, Computer Operator Tagore's High School, Gandhi nagar, J.Gutta. Ph: 8801064571/ 9399955993 [HA-3293]

■ Nalanda Educational Institutions, Vengalrao Nagar, Hyd. Requires Experienced Wardens & Tutors. Walk in Interview. 19, 20 & 21 July 2023, Time : 9am to 4pm. Ph: 040-23813997/ 23813826 [HA-3205]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్

3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

గంజాయి సేవించిన ముగ్గురికి రిమాండ్

మీర్‌పేట: గంజాయి సేవిస్తున్న ముగ్గురు యువకులను మీర్‌పేట పోలీసులు అదుపులోకి తీసుకుని, 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సీఐ కిరణ్ కుమార్ కథనం ప్రకారం... బుధవారం ఉదయం మీర్‌పేట లెనిన్‌నగర్ రైతుబజార్ సమీపంలోని ఖాళీ స్థలంలో గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు.. హుడాకాలనీకి చెందిన శివరాజ్ (23), లెనిన్‌నగర్‌కు చెందిన జర్పుల బలరాం (22), జర్పుల కుమార్ (25)ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 100 గ్రాముల 3 గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

ఎడతెరిపి లేని ముసురు

- ఇబ్బందుల్లో వాహనదారులు
- జలమయమైన రహదారులు

మొయినాబాద్‌రూరల్: మండలవ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా ముసురు కురుస్తూనే ఉంది. వర్షానికి రహదారులన్నీ జలమయమయ్యాయి. గ్రామాలకు వెళ్లే రోడ్లపై ఉన్న గుంతల్లో వర్షం నీరు చేరి ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా హైదరాబాద్-బీజాపూర్ రహదారి టోల్ కట్ట నుంచి గండిపేట చౌరస్తా వరకు కనకమామిడి, హిమాయత్‌నగర్ చౌరస్తా, అజీజ్‌నగర్ చౌరస్తా, ఆయా గ్రామాల్లో ముసురు వర్షంతో రహదారిపై వర్షం నీరు భారీగా చేరింది. ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్లకు మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వాహనం ఢీకొని రైతు మృతి



దుర్గారెడ్డి(ఫైల్)

షాబాద్: స్కూటీని పాల వాహనం ఢీకొనడంతో రైతు మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ యాదయ్యగౌడ్ కథనం మేరకు.. బొబ్బిల్లిగామ గ్రామానికి చెందిన రైతు దుర్గారెడ్డి(40) బుధవారం పురుగు మందు కొనుగోలు చేసేందుకు షాబాద్‌కు వెళ్లాడు. తన స్కూటీలో పెట్రోల్ అయిపోవడంతో సంకెపల్లిగూడలోని పెట్రోల్ బంక్ వద్దకు వచ్చాడు. పెట్రోల్ పోసుకొని వస్తున్న క్రమంలో షాద్‌నగర్ నుంచి చేవెళ్ల వైపు వెళ్తున్న పాలు వ్యాన్ స్కూటీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దుర్గారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తరువాత నగరానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రూ. 2931 కోట్లతో అభివృద్ధి



కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నేతలు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తుర్కయంజాల్: నియోజకవర్గంలో రూ. 2931 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. కిషన్‌రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఉండేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధుల కొరత లేకుండా పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అంతర్జాతీయ సంస్థలు, ఫార్మాసిటీల ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. మాజీ ఎంపీపీ రొక్కం భీంరెడ్డి లాంటి నాయకుడు బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ మరింత బలోపేతమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరిన నేతలు

మాజీ ఎంపీపీ రొక్కం భీంరెడ్డి, కౌన్సిలర్లు రొక్కం అనితా చంద్రశేఖర్ రెడ్డి, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కవిత, శ్రీలత, రవీందర్ రెడ్డి, మల్లేష్, కో ఆప్షన్ సభ్యులు పోరెడ్డి నర్సింహారెడ్డి, మరియమ్మ చిన్నయ్యతో పాటు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు.

కేసీఆర్‌కు రైతుల కష్టాలు తెలుసు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్య

ఎమ్మెలే అంజయ్యయాదవ్

కొందుర్గు: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రైతుల కష్టాలు తెలుసని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం కొందుర్గు మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవన సముదాయాన్ని, రైతువేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈట గణేశ్, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, సర్పంచ్ ఆదిలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య, ఏఓ మధుసూదన్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిదులు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలే ముద్దు



నిరసన తెలుపుతున్న దేవునిఎర్రవల్లి గ్రామస్తులు

గ్రామాల్లో ఆందోళనలు, ర్యాలీలు

చేవెళ్ల: కొత్తగా ఏర్పడనున్న చేవెళ్ల మున్సిపాలిటీలో మా గ్రామాలను కలుపొద్దంటూ పలు గ్రామాల ప్రజలు ఆందోళనలు చేపడుతున్నారు. మండలంలోని దేవునిఎర్రవల్లి, పామెన, ఊరేళ్ల గ్రామాల్లో ప్రజలు ర్యాలీలు నిర్వహించి మున్సిపాలిటీ వద్దు, గ్రామ పంచాయతీయే ముద్దు అంటూ నినాదించారు. బుధవారం కందవాడ ఉప సర్పంచ్ కావ్య విలేకరుల సమావేశం మాట్లాడుతూ.. మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దని అన్నారు. దీంతో మున్సిపాలిటీగా చేవెళ్లను మార్చేందుకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. అలాగే దేవుని ఎర్రవల్లి, పామెన, ఊరేళ్ల గ్రామాలను మున్సిపాలిటీగా చేస్తే గ్రామాల్లో దాదాపు 200 మంది కుటుంబాల ఉపాధి కూలీలకు ఉపాధి లేకుండా పోతుందని, దీనికి తోడు ఎంతో అభివృద్ధితో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన తమ గ్రామాల పేర్లు మున్సిపాలిటీతో కనుమరుగవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో కలుపవద్దంటూ మెజార్టీ గ్రామస్తులంతా తీర్మానం చేశారు.

కూలీలకు ఉపాధి కరువవుతోంది..

చేవెళ్ల మున్సిపాలిటీగా మార్చే ఆలోచనకు తాము వ్యతిరేకం కాదని, చేవెళ్ల గ్రామాన్ని మాత్రం మున్సిపాలిటీగా చేసుకోవాలి. చేవెళ్లకు చుట్టూ ఉన్న 10 గ్రామాలను కలుపుతారనే సమాచారం మేరకు గ్రామాల్లో దాదాపు 1800 ఉపాధి జాబ్‌కార్డులు ఉన్నాయి. వీటి ప్రకారం 6వేల మంది కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. చేవెళ్ల మునిసిపాలిటీలో విలీనం చేయాలనుకునే గ్రామాల్లో అధికారులు ప్రజాభిప్రాయం సేకరించాలి. ప్రజాభిప్రాయం మేరకే విలీనం ఉండాలి

– చింపుల సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర పంచాయతీ చాంబర్ అధ్యక్షుడు

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

డీఎల్‌పీఓ అమృత



ప్రచార చిత్రాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ అమృత

కడ్తాల్: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కందుకూర్ డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్‌పీఓ) అమృత అన్నారు. బుధవారం కడ్తాల్ గ్రామ సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డితో కలిసి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమృత మాట్లాడుతూ గ్రామాలు, తండాలలో ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పల్లెలు, గ్రామాలు, తండాలు ఆదర్శవంతంగా రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో మధుసూధనాచారి, వార్డు సభ్యులు మల్లయ్య, బిక్షపతి, మహిళ సంఘం సభ్యురాలు లావణ్య, కార్యదర్శి రాఘవేందర్ ఉన్నారు.


నేటి బాలలే రేపటి పౌరులు



విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు అందజేసిన రామకృష్ణ

కడ్తాల్: నేటి బాలలే రేపటి పౌరులని యువజన నాయకులు ఎర్ర రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని వాసుదేవ్‌పూర్ గ్రామంలోని అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణ, నాయకులు విఠల్‌నాయక్, మహేశ్, మోహన్, మంజునాథ్, పవన్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నవర్షానికే గ్రామాలు చిత్తడి



షాబాద్ మండల కేంద్రంలో వర్షంతో గుంతలమయంగా మారిన రోడ్డు

షాబాద్: జిల్లావ్యాప్తంగా రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. వర్షాలకు గ్రామాల్లో మట్టి రోడ్లు చిన్నపాటి వర్షానికే చిత్తడవతున్నాయి. నిర్వహణ లోపంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. కాల్వల్లోని మురుగు నీరు ముందుకు కదలడం లేదు. అనేకచోట్ల మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది. షాబాద్, ఎర్రోనిగూడ, గోపిగడ్డ, పోలారం, పోతుగల్ తండా గ్రామాలల్లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో రోడ్డులో వర్షపు నీరు నిలిచి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది.